www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
మంగళవారం
అక్టోబర్-20-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 290
పేజీలు : 4



# ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోరా?

## కోనాపూర్ మూలమలుపు వద్ద మృత్యుఘోష



- రెండేళ్లుగా గుంతలు, మట్టి కుప్పలతో నరకయాతన
- అధికారుల నిర్లక్ష్యంతో ప్రయాణికులకు ప్రాణసంకటం
- గతంలో కారు గుంతలో పడి పలువురికి గాయాలు
- సమస్య పరిష్కారం చేయాల్సిందే.
- లేకుంటే హైవే అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తాం
- సర్పంచ్ వెంకట్రామిరెడ్డి హెచ్చరిక




3



రహదారులపై ప్రయాణం సురక్షితంగా సాగేలా ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాల్సిన జాతీయ రహదారుల అధికారులు పూర్తిగా నిద్రమత్తులో జోగుతున్నారు. అధికారుల బాధ్యతారాహిత్యం, పట్టింపులేనితనం అమాయక ప్రయాణికుల పాలిట శాపంగా మారుతోంది. ప్రమాదం పొంచి ఉందని స్పష్టంగా తెలిసినప్పటికీ, చిన్నపాటి పనులను సైతం ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలోకి ప్రవేశించే ప్రధాన రహదారిలోని మూలమలుపు వద్ద నెలకొన్న భయానక పరిస్థితులే ఇందుకు నిదర్శనం. మురుగునీటి కాలువ నిర్మాణం కోసం తవ్విన భారీ గోయిని పూడ్చకుండా, పైగా అక్కడి మట్టిని రోడ్డుపైనే కుప్పగా పోసి వదిలేయడంతో వాహనదారులు రోజూ మృత్యువుతో పోరాడుతూ ప్రయాణించాల్సి వస్తోంది.

రామాయంపేట, (డీజీ శ్రీనివాస శర్మ, సిరి న్యూస్)

# బియ్యం ధరల మంట!

## సామాన్యుడి పరేషాన్

4

- క్వింటాల్‌పై రూ.1000 వరకు భారం
- సామాన్యుడి కంచంలో అన్నం భారం
- దేశవ్యాప్తంగా పెరుగుతున్న నిత్యావసరాల ధరలు
- సతమతమవుతున్న పేద, మధ్యతరగతి వర్గాలు
- బియ్యం కృత్రిమ కొరత సృష్టిస్తున్న అదృశ్య శక్తులు
- రైస్ మిల్లులు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి
- మార్కెట్‌పై నిఘా పెంచాలని డిమాండ్



మానవుడి ప్రాథమిక అవసరమైన కూటికి, గుడ్డకు కొదవ రాకూడదంటే ప్రతి ఒక్కరికీ అన్నం ముఖ్యం. కానీ నేడు అదే నిత్యావసరమైన బియ్యం ధరలు అడ్డగోలుగా పెరుగుతుండటం సామాన్య ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. దేశవ్యాప్తంగా బియ్యం కొరత ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారులు రేట్లను విపరీతంగా పెంచేస్తున్నారు. సాధారణ రకాలు మొదలుకుని సన్న బియ్యం వరకు క్వింటాకు ఏకంగా రూ.600 నుంచి రూ.1,000 వరకు ధరలు పెరిగినట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. కిలో బియ్యంపై అదనపు భారం పడుతుండటంతో పూటగడవడం కష్టంగా మారిన పేద, మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వాల వైపు దీనంగా ఎదురుచూస్తున్నాయి.

గజ్వేల్, (సిరి న్యూస్)



# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

## రాయసముద్రం చెరువు కట్టపై పూల పండుగకు జనసంద్రం!

- కాశీని తలపించిన గంగా హారతి
- వందలాదిగా తరలివచ్చిన మహిళలు
- ఉత్తమ బతుకమ్మలకు వెండి బహుమతులు
- వేడుకలకు మాజీ కార్పొరేటర్ పుష్పనగేష్ సహకారం

2





# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతిరూపం. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు చేసుకోవడం ఈ పండుగ ప్రత్యేకత. సంప్రదాయ వేడుకలకు ఆధ్యాత్మిక తను జోడిస్తూ నిర్వహించే గంగా హారతి పండుగ శోభను మరింత పెంచుతుంది. ఈ నేపథ్యంలో రామచంద్రాపురంలోని రాయస ముద్రం చెరువు కట్టపై నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి.

**రామచంద్రాపురం, అక్టోబర్ 19 (సిరి న్యూస్)**

## రాయసముద్రం చెరువు కట్టపై పూల పండుగకు జనసంద్రం!

- కాశీని తలపించిన గంగా హారతి..
- వందలాదిగా తరలివచ్చిన మహిళలు
- ఉత్తమ బతుకమ్మలకు వెండి బహుమతులు..
- వేడుకలకు మాజీ కార్పొరేటర్ పుష్పనగేష్ సహకారం

### ఉత్తమ బతుకమ్మలకు వెండి బహుమతులు

బతుకమ్మల అందం, అలంకరణలో ప్రతిభ కనబరిచిన విజేతలకు వెండి బహుమతులు అందజేశారు. పోటీల్లో ఉషారాణి మొదటి బహుమతి, మల్లిక రెండో బహుమతి, కళ్యాణి మూడో బహుమతి సాధించారు. మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తన సొంతంగా విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. సంప్రదాయ పండుగను సామూహికంగా నిర్వహించడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ రెడ్డి, సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ రావు, కోశాధికారి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దోకురి విష్ణువర్ధన్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో రాయసముద్రం చెరువు కట్ట బతుకమ్మ సంబరాలతో సందడిగా మారింది.

### వందలాదిగా వచ్చిన మహిళలు

రామచంద్రారెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెన్నవరం మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పూల పండుగకు వందలాదిగా మహిళలు తరలి వచ్చారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో చెరువు కట్ట పరిసరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. మహిళల ఆటపాటలు, చిన్నారుల సందడి, దాండియా నృత్యాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. కార్యక్రమ నిర్వహణకు మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ సహాయ సహకారాలు అందించారు.





### కాశీని తలపించిన గంగా హారతి

వేడుకల్లో భాగంగా కాశీ నుంచి వచ్చిన పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన గంగా హారతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చెరువు కట్టపై భక్తిశ్రద్ధల మధ్య సాగిన హారతి కార్యక్రమం కాశీలోని గంగా హారతిని తలపించింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని తిలకించిన ప్రజలు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.




# ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోరా?

## కోనాపూర్ మూలమలుపు వద్ద మృత్యుఘోష

- రెండేళ్లుగా గుంతలు, మట్టి కుప్పలతో నరకయాతన
- అధికారుల నిర్లక్ష్యంతో ప్రయాణికులకు ప్రాణసంకటం
- గతంలో కారు గుంతలో పడి పలువురికి గాయాలు
- సమస్య పరిష్కారం చేయాల్సిందే.
- లేకుంటే హైవే అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తాం
- సర్పంచ్ వెంకట్రామిరెడ్డి హెచ్చరిక

రామాయంపేట, (డీజీ శ్రీనివాస శర్మ, సిరి న్యూస్)

రహదారులపై ప్రయాణం సురక్షితంగా సాగేలా ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాల్సిన జాతీయ రహదారుల అధికారులు పూర్తిగా నిద్ర మత్తులో జోగుతున్నారు. అధికారుల బాధ్యతారాహిత్యం, పట్టింపులేని తనం అమాయక ప్రయాణికుల పాలిట శాపంగా మారుతోంది. ప్రమాదం పొంచి ఉందని స్పష్టంగా తెలిసినప్పటికీ, చిన్నపాటి పనులను సైతం ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలోకి ప్రవేశించే ప్రధాన రహదారిలోని మూలమలుపు వద్ద నెలకొన్న భయానక పరిస్థితులే ఇందుకు నిదర్శనం. మురుగునీటి కాలువ నిర్మాణం కోసం తవ్విన భారీ గోయిని పూడ్చకుండా, పైగా అక్కడి మట్టిని రోడ్డుపైనే కుప్పగా పోసి వదిలేయడంతో వాహనదారులు రోజూ మృత్యువుతో పోరాడుతూ ప్రయాణించాల్సి వస్తోంది.



### పెరిగిపోతున్న ప్రమాదాలు..

ఈ ప్రమాదకర ప్రాంతంలో గతంలోనూ పలుమార్లు వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యాయి. ఇటీవల కాలంలో వివాహం జరిగిన ఓ పెళ్లికొడుకు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి నేరుగా ఆ లోతైన గుంతలో పడి తీవ్రంగా గాయపడిన ఘటన స్థానికులను కలచివేసింది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతమవుతున్నా, ప్రాణనష్టం జరిగే వరకు అధికారులు కళ్లు తెరవరా అని గ్రామస్తులు మండిపడుతున్నారు. భారీ ముప్పు ముంచుకొస్తున్నా సంబంధిత హైవే అధికారులు కనీస స్పందన లేకుండా వ్యవహరించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### రెండుమూడేళ్లుగా వీడని నిర్లక్ష్యపు నీడ

సాధారణంగా రోడ్లపై ఏ చిన్న ప్రమాదకర పరిస్థితి తలెత్తినా అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలి. కానీ కోనాపూర్ మూలమలుపు వద్ద మాత్రం గత రెండు మూడు సంవత్సరాలుగా ఇదే తంతు కొనసాగుతోంది. మురుగునీటి కాలువ కోసం తవ్విన గోయి అలాగే తిష్టవేయగా, తీసిన మట్టి రహదారిని ఆక్రమించింది. ఇది మూలమలుపు కావడంతో ఎదురుగా వచ్చే వాహనాలు ముందుగా కనిపించక ద్విచక్ర వాహనదారులు, కార్ల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో సరైన వెలుతురు లేక గోయి కనిపించక వాహనాలు అదుపుతప్పి బోల్తా పడే ప్రమాదం పొంచివుంది. నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే ఈ మార్గంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

### కార్యాలయాల ముట్టడి తప్పదు

ప్రమాదకర పరిస్థితులపై కోనాపూర్ గ్రామ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఆ గోయిని పూడ్చి, రోడ్డుపై ఉన్న మట్టి కుప్పలను తొలగించి రాకపోకలను సులువు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత హైవే అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో స్పందించిన ఎన్‌హెచ్ 765డీ అధికారి సతీష్ మాట్లాడుతూ, గ్రామంలోని ఒక విద్యుత్ స్తంభం అడ్డుగా ఉండటం వల్లే పనులు పెండింగ్‌లో పడ్డాయని తెలిపారు. త్వరలోనే ఆ సమస్యను పరిష్కరించి రోడ్డు పనులు పూర్తి చేస్తామని, తాత్కాలికంగా వాహనదారులను అప్రమత్తం చేసేందుకు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అధికారుల హామీలు కేవలం మాటలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందో లేదో వేచి చూడాలి.







# బియ్యం ధరల మంట!

## సామాన్యుడి పరేషాన్

గజ్వేల్, అక్టోబర్ 19 (సిరి న్యూస్) : మానవుడి ప్రాథమిక అవసరమైన కూటికి, గుడ్డకు కొదవ రాకూడదంటే ప్రతి ఒక్కరికీ అన్నం ముఖ్యం. కానీ నేడు అదే నిత్యావసరమైన బియ్యం ధరలు అడ్డగోలుగా పెరుగుతుండటం సామాన్య ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. దేశవ్యాప్తంగా బియ్యం కొరత ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారులు రేట్లను విపరీతంగా పెంచేస్తున్నారు. సాధారణ రకాలు మొదలుకుని సన్న బియ్యం వరకు క్వింటాకు ఏకంగా రూ.600 నుంచి రూ.1,000 వరకు ధరలు పెరిగినట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. కిలో బియ్యంపై అదనపు భారం పడుతుండటంతో పూటగడవడం కష్టంగా మారిన పేద, మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వాల వైపు దీనంగా ఎదురుచూస్తున్నాయి.

- క్వింటాల్‌పై రూ. 1000 వరకు భారం
- సామాన్యుడి కంచంలో అన్నం భారం
- దేశవ్యాప్తంగా పెరుగుతున్న నిత్యావసరాల ధరలు
- సతమతమవుతున్న పేద, మధ్యతరగతి వర్గాలు
- బియ్యం కృత్రిమ కొరత సృష్టిస్తున్న అదృశ్య శక్తులు
- రైస్ మిల్లులు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి
- మార్కెట్‌పై నిఘా పెంచాలని డిమాండ్

### అక్రమ నిల్వలపై తనిఖీలు చేపట్టాలి...

బియ్యం కొరతపై వస్తున్న వదంతులు నిజమేనా లేక వ్యాపారుల కృత్రిమ సృష్టినా తేల్చేందుకు అధికారిక గణాంకాలు, క్షేత్రస్థాయి పరిశీలనలు అత్యవసరం. రైస్ మిల్లులు, హోల్‌సేల్ వ్యాపారుల గోదాములలో నిల్వలపై పౌరసరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిల్వలు దాచిపెట్టినట్లు తేలితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. మార్కెట్‌లో సరఫరాను మెరుగుపరచడం ద్వారా ధరలను అదుపులోకి తెచ్చేందుకు తక్షణ చర్యలు ప్రారంభించాలి.

### అన్నం భారంగా మారకుండా..

బియ్యం ధరలు అదుపు తప్పకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. సామాన్యులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన బియ్యం లభించేలా ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, బహిరంగ మార్కెట్ పై నిరంతరం నిఘా ఉంచాలి. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేసి, సామాన్యుడి కంచంలో అన్నం భారంగా మారకుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా పాలకులపైనే ఉంది.

### నిల్వలు సరిపడా ఉన్నా..

ప్రభుత్వ గోదాముల్లో బియ్యం నిల్వలు పుష్కలంగా ఉన్నాయని చెబుతున్నప్పటికీ, బహిరంగ మార్కెట్లో ధరలు ఎందుకు ఎగబాకుతున్నాయనే దానిపై స్పష్టత కొరవడింది. ఉత్పత్తి, రవాణా ఖర్చులు, డిమాండ్ సరఫరా మధ్య వ్యత్యాసం పేరుతో కొందరు వ్యాపారులు ప్రజలను దోచుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పండుగల సీజన్ సమీపిస్తున్న తరుణంలో, కొత్త పంట మార్కెట్ లోకి వచ్చే సమయానికి కృత్రిమ కొరతను సృష్టించి లబ్ధి పొందాలని చూసే వర్గాలపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

